# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

## కొండ్రేసిన మొగలాయి!

రుషీసుపుడి మండలంలో మునులు మిణుకు మిణుకుమంటా తపసు చేసుకుంటా వుండారు. మంచం కోళ్ళు ఇంకొంచెం పైకి జరిగినాయి. వున్నట్టుండి పిల్లలకోడి రెక్కలు ఇదిలించగానే పిల్లలు కీసుకీసుమంటా చెల్లాచెదరైనాయి.

''ఆకాశంలో జరిగే ఇంతలు అన్నీ ఇన్నీ గావు. చిల్లర ఎంచగలమా? చాప చుట్ట గలమా?''

అనింది ఇచ్చిత్తరంగా చుక్కల్ని చూస్తా బత్తుడింటి దీపం.

''ఎందుకు ఎంచలేము? ఎందుకు చుట్టలేము? అప్పుడెప్పుడో తాతలకి ముత్తాతల కాలంలో ఆకాశం ముల్లు కట్టికి అందేంత ఎత్తులో వున్నిందంట! ఆడోళ్లు ఇంటిముందర పేన్నీళ్ళుజల్లి, ఆకాశం నుంచి తుంచి చుక్కల్ని పెట్టి, ముగ్గు పిండికి బొదులుగా వెన్నెలతో ముగ్గేసేవాళ్ళంట.'' అనింది పొరుగింటి దీపం.

''అదెట్టా సాద్దిమైతింది? చుక్కల్నిపెట్టి ముగ్గెట్టా ఏసేది?'' అని అడిగింది అమాయకంగా బత్తుడింటి దీపం.

''ఎట్టా ఏంటే ఎర్రిదానా? అది కవిగట్టి వెన్నెల ముగ్గేసింది'' అనింది పెద్దింటి దీపం.

''కవిగట్టడమంటే ఏంది?'' అనింది అర్ధంగాక తలగోక్కుంటా.

'నీ తిక్క తిరణాలకి పోనూ! కవిగట్టడమంటే వెన్నెలతో ముగ్గెయ్యడం. చందమామని తుంచి తల్లో పెట్టుకోవడం. తొలేటి చినుకు వాలగానే మన్నుపూసి పలవరించడం'' అనింది పెద్దింటి దీపం.

బత్తుడింటి దీపానికి అంతా అయోమయంగా వుండాది.

''ఇంగా అర్తంకాలా?''

లేదన్నట్టు తలూపింది.

''నీకు అర్తమయ్యేట్టు చెప్తానుండు. కవిగట్టడమంటే రైతు మేడిపట్టి కొండ్రేస్తే భూదేవి నీళ్ళు పోసుకోవడం'' అని వివరంగా చెప్పింది పెద్దింటి దీపం.

'భలే భలే... ఎంత బాగా చెప్పినావు. సేద్దిం చెయ్యడమంటే కవిగట్టడమేగదా!''

అనింది నగిరింటి దీపం.

''ఇప్పుడు మీకు కొండ్రేసిన మొగలాయి కత చెప్తాను'' అనింది పెద్దింటి దీపం.




* * *

తొలేటి వానలు పడినాయి.

భూదేవి సమర్తాడింది. రైతులు మడకలు కట్టి దుక్కిలు దున్నతా వుండారు. తూనికట్టెలు ఇష్టమొచ్చినట్టు ఎగరతా వుండాయి.

చింత కొమ్మలమింద వాలినకాకులు మడకసాలులో తేలిన వేరుపురుగులను ముక్కున కరుచుకోని పోతావుండాయి.

ఇంటెనక చేన్లో మూడు మడకలు కట్టినారు గోపినోళ్ళు!

రెండువారల ముందునుంచే దుక్కిలు దున్నేదానికి కావల్సిన కొరముట్లన్నీ అరువు చేసిపెట్టుకున్నారు.



## రామాయణంలో రైలువేట...

**1936**నాటి మాట. తెలుగునాట అసలు సినిమా నిర్మాణానికి శ్రీకారం చుట్టింది రాజమండ్రిలో. దుర్గాసినీటోన్ పతాకం మీద అప్పట్లో 'సంపూర్ణ రామాయణం' సినిమా తీశారు. *1972*లో వచ్చిన బాపు రామాయణం నిర్మాత నిడమర్తి సత్యమూర్తిగారి తండ్రిగారు ఆ సినిమా తీశారు. ఆ సినిమాలో.... మామూలుగానే రావణాసురుడు సీతను ఎత్తుకుపోయాడు. రాములవారేమో చెట్లంటా పుట్లంటా అమ్మవారిని వెతుక్కుంటూ తిరుగుతున్నాడు. సీతా, సీతా అంటూ రామ పాత్రధారి అడవిలో తిరుగుతుంటే దూరంగా వెనకవైపు రాజమండ్రి గోదావరి వంతెనమీద రైలు పొగ వదులుతూ తాపీగా సాఫీగా వెడుతోంది. రాములవారి బాధ తమ బాధగా భావిస్తున్న ప్రేక్షకులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆనక పకపకా నవ్వేసారు. నాస్తికోద్యమం గురించి అప్పుడప్పుడే తెలుసుకుంటున్న ఇంకొందరు అలా కాళ్లకి బలపాలు కట్టుకు తిరక్కపోతే రైలెక్కి వెతకొచ్చుకదా అని రాములవారికి సలహా కూడా ఇచ్చారు. శ్రీరామ పాత్రధారి నటనా వైదుష్య మహిమలో మునకలేసిన సాంకేతిక సిబ్బంది షూటింగ్ సమయంలో తమ రామాయణంలో ఈ రైలువేట'ను గమనించలేదు.

మంగళ గుట్టకి పొయ్యిని వంపు తిరిగిన మూడు ముష్టి తుండ్లు నరుక్కోని వచ్చినారు.

గొర్రైలతాత, పెదబ్బ వాళ్ళ నాయన. వాటిని పేడ పంచితంలో వారందినాలు నానేసినారు. ఆ తుండ్లని మడకలు అరువు చేసే కాసీమ్‌మామ దెగ్గిరికి ఎత్తుకోని పొయినారు. గొర్రైలతాత దెగ్గిరుండి మూడుమడకలు చెక్కించినాడు.

అరువు చేసిన మడకల్ని గొడ్ల కొట్టాంలో అరుగుకి ఆనించి పెట్టుంటే చూసేదానికి రెండు కండ్లూ చాలటం లేదు. నూనూగు మీసాల వగిసి లోని పిలకాయల మాదిరి నవనవలాడతా వుండాయి.

పెదబ్బ వాటిని తాకి చూసినాడు.

చల్లగా తగిలినాయి.

మంచం మింద కూర్చొని గోగునారతో పగ్గాలు పేనతా వాళ్ల గొర్రైల తాత అన్నేడు గదా!

''పెదబ్బా... నీగ్గూడ ఒగమడక అరువు చెయించినా! ఈసారి నువ్వు కొండ్రెయ్యాల్ల'' అన్నేడు.

ఆ మాటకి పెదబ్బ భలే కుశాలపడి పొయినాడు.

మూడు మడకల్లో ఒగమడకని ఎంచుకుని, ''తాతా నాకు ఈ మడక కావల్ల'' అని అడిగినాడు.

''అదిగాదు! మద్దిలో వుండాదే వులకంగా అది నీకు. నీకోసమనే చెక్కించినా'' అన్నేడు గొర్రైల తాత.

ఆ మడకని తాకి ముద్దుపెట్టుకున్నాడు పెదబ్బ.

పెదాలు చేదెక్కినాయి.

ముష్టి చెక్క గుమగుమా పలవరించింది.

కండ్లు మూసుకొని ఆ వాసనని గుండెల్నిండా పీల్చుకున్నాడు.

ఆ పొద్దునుంచి ఎప్పుడెప్పుడు తోలేటి వానలు పడతాయా! ఎప్పుడెప్పుడు మేడి పడదామా! ఇంటిముందు ముగ్గేసినట్టు ఎప్పుడెప్పుడు కొండ్రేద్దామా! అని కుశాలగా వుండాది పెదబ్బకి.

ఆ రోజు రానే వచ్చింది.

పెదబ్బ వాళ్లమ్మ పసుపు కుంకాలతో, పూలతో మడకల్ని పూజించింది. పెదబ్బ, వాళ్లనాయన, గొర్రైల తాత కుంకం తీసుకోని బొట్లు పెట్టుకున్నారు.

కప్పూరం వెలిగించి పెదబ్బ టెంకాయి కొట్టినాడు.

ఒప్పులో మొలకొచ్చింది. అంతా మంచే జరుగుతుందని అందరి కండ్లూ సంతోషంతో చెమ్మగిల్లినాయి.

నాన బియ్యం, బెల్లం పిల్లోళ్లకి పంచింది వాళ్లమ్మ.

భుజం మిందుండే పైగుడ్డని తీసి తలకి రుమాలు చుట్టుకున్నాడు. ఎడం చేత్తో మేడిపట్టినాడు. కుడిచేత్తో ముల్లు కట్టి పట్టుకున్నాడు.

తొలిసారి మేడిపట్టడం.

పెదబ్బ గుండెకాయలు 'లొటాలొటాని' కొట్టుకుంటా వుండాయి.

''పెదబ్బా.... తొట్ట తొలి మేడిపట్టినావు. మన ఇల్లిలిపుదేవుడు సుబ్రమన్నెం స్వామిని తలుచుకోని ఎద్దుల్ని అదిలించు'' అన్నేడు గొర్రైల తాత.

మొనసులో సుబ్రమన్నెం స్వామిని తలచుకోని ఎద్దుల్ని అదిలించినాడు పెదబ్బ.

మడక తేలిపోతావుండాది. సాలు తప్పదున్నేస్తా వుండాడు.

పగ్గాలు పట్టుకోని గుంజినాడు. పెద్దావు, ఎద్దు నిలబడినాయి.

ఆ మాత్తరానికే వొళ్లంతా చెమటలు పట్టేసినాయి. కుంకమ బొట్టు కరిగి నుదిటిమింద నుంచి కొనముక్కు మిందకు కారిపోయింది.

గొర్రైల తాత నవ్వతా,

''పెదబ్బా... కొండ్రేసేది అట్టాగాదు! చూడు... ఎడంచేత్తో మడకని గట్టిగా అదిమిపట్టుకో, దూరంగా నీ కంటికి కనిపించే రాయినో రప్పనో, చెట్టునో గుర్తుపెట్టుకో, నీ చూపంతా దాని మిందనే వుండాలి. కొండ్రేస్తే ఈ పక్కనుంచి ఆ పక్కకి దారంపట్టి గీత గీసినట్టు సాలు సక్కంగా వస్తుంది'' అన్నేడు.

పెదబ్బ మల్లా పెద్దావుని, ఎద్దుని అదిలించినాడు.

ఆ పక్కనుండే పలవరేణి మాను మింద దృష్టిపెట్టి కొండ్రేస్తున్నాడు. అదిమి పట్టేసరికి ఎడమచెయ్యి నొప్పి పెట్టింది. సాలు సొట్టలు సొట్టలు పోతానే వుండాది.

వాళ్లనాయిన సొట్టబోయిన సాలుని సక్కదిద్దతా కొండ్రేస్తావుండాడు.

ఒగసారి కొండ్రేసినాడు.

రేండోసారి కొండ్రేసినాడు.

మూడోసారి గూడ సొట్టలు సొట్టలుగానే కొండ్రేసినాడు పెదబ్బ.

వాళ్ల నాయనకి కోపమొచ్చింది.

దున్నే దున్నే మడకని వదిలేసి, ''లమిడీ కొడకా! రైతు పుట్టక పుట్టినావు. కొండ్రయ్యడం గూడా చేత కాదానీకు?'' అని ముల్లు కట్టితో పెదబ్బని వాతలు పడేట్టు కొట్టేసినాడు.

గొర్రైల తాత అడ్డమొచ్చి ముల్లుకట్టి పెరుకున్నాడు.

''నీయమ్మా మూగినా కొడకా! బిడ్డని పట్టుకోని గొడ్డుని కొట్టినట్టు కొడతావేంది. బుద్దుండాదా నీకు!'' అని కొడుకు మింద ఎగిరినాడు గొర్రైలతాత.

పెదబ్బ మన్నులో కూరుకోని ఏడస్తావుండాడు.

''తొట్టతొలి మేడిపట్టినాడు. బెదరకొట్టేస్తా వుండావే! తప్పదున్నతా తప్పదున్నతానే సక్కగా దున్నేది నేర్చుకుంటాడు'' అంటా పెదబ్బని దగ్గరికి తీసుకొన్నేడు గొర్రైలతాత.

పై గుడ్డతో దుమ్ము తుడిచినాడు.

కండ్లనీళ్లు తుడిచినాడు.

''అరెరే... నెత్తురుగూడా కమ్మిందే! ఎట్ల కొట్టేసినాడు సూడు మొరుటునాకొడుకు! పెదబ్బా...నువ్వు పొయ్యి గెనిమింద కూగడచెట్టు నీడన కుచ్చోపో! మేము ఎట్టా కొండ్రిలేస్తా దున్నతావుండామో ఈ పొద్దంతా గెవనిస్తావుండు'' అన్నేడు గొర్రైలతాత.

పెదబ్బ ఏడుస్తానే పొయ్యి గెనిమింద కూగడ చెట్టు నీడన కూర్చున్నాడు.

గొర్రైలతాత, వాళ్లనాయిన కొండ్రిలేస్తా దున్నతా వుండారు.

చూపు మరల్చకుండా వాళ్లు ఎట్టా దున్నతా వుండారో ఆ పొద్దంతా గెవనిస్తా వుండిపోయినాడు.

పెదబ్బకి తలకొట్టేసినట్టయింది.

''కొండ్రెయ్యి లేకపోయిన బతుకు ఒగబతుకేనా? దీనికంటే ఎద్దుపుండు పొడుచుకుని తినే కాకిగా పుట్టుంటే బాగున్ను. పియ్యితినే పందిగా పుట్టుంటే బాగున్ను'' అని దిగులుపడిపొయినాడు పెదబ్బ.

ఆరాత్తిరి,

సంగటి తిన్నాక మంచంమింద కూర్చోని కుశాలగా బీడి ముట్టించినాడు గొర్రెలతాత.

మంచందగ్గరికి పొయినాడు పెదబ్బ.

మనవడ్ని చూసి, "ఏం పెదబ్బా పొద్దున్నుంచి దిగులుగా వుండావు?" అని అడిగినాడు ఒగగుక్క పొగ గుండెలనిండా పీల్చి వదలతా.

"ఉరేసుకుందామని వుండాది తాతా! రైతు పుట్టక పుట్టి కొండ్రెయ్యలేకపోతినే. బతికేమి సుఖం?" అన్నేడు మంచంమింద కూర్చోని.

కండ్ల నిండుకు నీళ్లు పెట్టుకున్నాడు పెదబ్బ.

ఆ మాటకి గొర్రెల తాత కడుపులో దేవినట్టని పించింది.

"ఉరేసుకోవడం మొగలాయితనం గాదు పెదబ్బా! ఓడిపోయినప్పుడే గుండె నిబ్బరంతో వుండాలి. ఎవురైనా తప్పటడుగులు ఏస్తానే నడిచేది నేర్చుకుంటారు" అని ఓదార్పుమాటలు చెప్పినాడు.

"పెదబ్బా నీకోకత చెప్తాను వింటావా?" అని అడిగాడు.

"చెప్పు తాతా వింటాను." అన్నేడు పెదబ్బ కండ్ల నీళ్లు తుడుచుకోని.

గొర్రెలతాత కత చెప్పడం మొదలెట్టినాడు.

"ఇప్పటి కత కాదులే ఇది. రైతు పుట్టినప్పుడు పుట్టిన కత. ఉత్తీత తొలిగుడ్డిని ముక్కుతో పగలగొట్టి సంజీవిని పుల్లతో రైతుని, రైతు పెళ్లాన్ని పుట్టించింది. గెవిలో తలదాచుకున్నారు. ఆకలేస్తా వుండాది వాళ్లకి"

"బయటికి పొయ్యి ఆకులో అలుములో, కాయాగసురో కోసుకోని రాపో! తిని ఆకలితీర్చు కుందాం" అనింది రైతు పెళ్లాం.

రైతు గెవినుంచి బయటపడినాడు.

మంగళగుట్టంతా సీతాఫలం చెట్లేగదా! కాయలు ఇరగ్గాసినాయి. చెట్టు పొండ్లు పలవరిస్తా వుండాయి.

ఒగపండుని కోసుకోబొయినాడు రైతు

ఇంతలో...

ఎవరో "ఆగు" అని గదమాయించినట్టు విని పించింది. వెనక్కి తిరిగి చూసినాడు.

ఎవరో ఆడది వొగిసిలో వుండాది. రొమ్ముల్ని, మానాన్ని పొడవాటి కురులు కప్పేసి నేలమింద పారాడతావుండాయి. చేతిలో వేట కొడవలి పట్టుకొనింది. ఇంతింత కనుగుడ్లు ఎల్లబెట్టుకోని చూస్తా వుండాది.

భయపడకుండా, "ఎవురు నువ్వు?" అని అడిగి నాడు రైతు.

"నేను అక్కదేవత చెల్లిని. నన్ను నేలమ్మ అంటారు. నువ్వు పండు కోసుకోవాలంటే నా కడుపు పండించాలి" అనింది.

"అదెట్లా కుదురుతుంది? పెళ్లాం వుండగా ఇంగొక ఆడదానితో కూడితే దేవుడు వూరుకోడు" అన్నేడు రైతు.

"నాకోసమే నిన్ను దేవుడు పుట్టించినాడు. తొలేటివానలు పడినాయి. సమర్తాడినాను. నాతో కూడి నాకడుపు పండించు." అని తాపంతో రైతుని కావలించుకోబోయింది.

"పొండ్లుకోసుకోని పోకపోతే నా పెళ్లాం ఆకలితో సచ్చిపోతుంది. నీతో కూడితే పాపాన్ని మూట గట్టుకున్న వాడ్ని అవుతాను" అని రైతు చేతులు నలుపుకున్నాడు.

"అట్లయితే ఒగపని చెయ్యి. ఈ వేట కొడవలి తీసుకో! ఒక్క వేటుకి నా తలనరుకు. నా నెత్తురుతో నేలంతా తడుస్తుంది. నా నెత్తురుతో తడిసిన నేల సత్తువ కలిగిన నేలవుతుంది. తొలేటివానలు పడినప్పుడు నేను సమర్తాడతాను. ముష్టి మడకతో కొండ్రేసి నా తాపాన్ని తీర్చు. నా కడుపు పండించు" అనింది వేటకొడవలి చేతికిస్తా.

రైతు మారు మాట్లాడకుండా వేటకొడవలి తీసు కోని ఒక్క వేటుకు ఆ యమ్మ తల నరికినాడు.

తల ఎగిరి ఏడు సముద్రాలకి అవతల పడింది.

మొండెంనుంచి నెత్తురు 'జివ్వున' ఎగజిమ్మింది.

నెత్తురుతో తడిసిన నేల సత్తువ కలిగిన నేలయింది. తడవని నేల సవుడు నేలయింది.

తొలేటి వానలు పడినాయి.

నేల సమర్తాడింది.

వండ్రంగి అరువు చేసి ఇచ్చిన ముష్టి మడకతో, దేవలోకం నుంచి దేవుడు పంపించిన బసవడ్ని, గోమాతని కాడికట్టి కొండ్రేసినాడు రైతు. కొన్నాళ్లకి ఆయమ్మ కడుపు పండింది అని కత చెప్పినాడు గొర్రెలతాత.

"అందుకని పెదబ్బా! దున్నపోతై పుట్టినాక దున్ని చావల్ల. మొగాడై పుట్టినాక పులిభోజపం చేని ఆడదాన్ని సుఖపెట్టల్ల. రైతుపుట్టక పుట్టినాక మొగలాయిలా కొండ్రేసి భూదేవి కడుపు పండించల్ల" అని మీసాన్ని మెలితిప్పినాడు గొర్రెల తాత.

ఆ మాటకి పెదబ్బ కళ్లలో కోడిపుంజు పౌరుషం ఎగజిమ్మింది.

* * *

మరుసటి దినం,

తలకి రుమాలు చుట్టి ధైర్యంగా మేడిపట్టినాడు పెదబ్బ.

ఆ పక్కనుండే పలవరేణి మానుమింద దృష్టినిలిపినాడు.

పెద్దావుని, ఎద్దుని అదిలించినాడు.

ఎడంచేత్తో మడకని అదిమిపట్టి, ఆ పక్కనుంచి ఈ పక్కకి దారంపట్టి గీత గీసినట్టు సక్కంగా కొండ్రేసినాడు. జల్లున పూలు రాలినట్టు భూదేవి వొళ్లు పులకరిం చింది.

గొర్రెల తాత ఆనందం అంతా ఇంతా గాదు!

మీసాన్ని మెలితిప్పి "పులి కడుపులో పిల్లి పుట్టదు. పులే పుడి తింది" అంటా మనవడ్ని కావలించు కున్నాడు.

అని పెద్దింటి దీపం కత చెప్పే సరికి...

"భలే భలే... భలే కత చెప్పినావు. పులిలాంటి కత చెప్పినావు" అని తల లూపతా దీపాలన్నీ సంతోషంగా చప్పట్లు కొట్టినాయి.

★

## అదో అదనపు ఆకర్షణ

తెలుగు సినిమాకి అప్పటికి ఇంకా మాట రాలేదు. మూకీ రోజులన్నమాట. దరిదాపుగా అన్నీ పురాణ చిత్రాలే వచ్చేవి. ఎంత తెలిసిన పురాణమైనా అసలు సన్నివేశమేమిటో, పాత్రధారులు ఏమి మాటాడుకుంటున్నారో జనానికి తెలియాలి కదా? అందుకని హాల్లో ఒక వ్యాఖ్యాత ఉండేవాడు. అతగాడు తన చమత్కారాలతో ప్రేక్షకులకు కథ చెప్పేవాడు. తెరమీద కనిపించే అన్ని పాత్రలకూ తనే సంభాషణలు చెప్పేవాడు. నిజానికి డబ్బింగ్ ప్రక్రియ ఆనాడే అలా వ్యాప్తిలోకి వచ్చింది. టాకీ వచ్చి సినిమా ప్రాభవం మొదలయాక కమేడియన్‌గా ఒక వెలుగు వెలిగిన కస్తూరి శివరావు వ్యాఖ్యానం ఆరోజుల్లో చాలా పాపులర్. ఆంధ్రదేశాన తొలి పర్మినెంట్ థియేటర్ బెజవాడ మారుతీసినిమా హాల్లో కూడా ఆయన చాలా రోజులు అలా వ్యాఖ్యాతగా పనిచేశారు. ఆయన వ్యాఖ్యానం చెబుతుంటే పక్కన హార్మోనియం, తబలాతో ఇద్దరు వాద్యగాళ్లు సన్నివేశానికి కావలసిన మూడ్‌ను తమ వాద్యాలతో తెచ్చేవారు. అయినా కూడా సినిమాకు జనం పెద్దగా వచ్చేవారు కాదు. నాటకాల ప్రభంజనం ఇంకా చెదరని రోజులవి. ఒకటే ప్రొజెక్టర్‌మీద సినిమా ప్రదర్శించేవారు. అందుకని రీలుకూ, రీలుకూ మధ్య వ్యవధి బాగా వుండేది. ఆ విరామంలో జనాన్ని రంజింపచేసేందుకు బొంబాయినుంచి యువతులను తీసుకువచ్చి నాట్య ప్రదర్శనలు ఏర్పాటుచేసేవారు.

